# సహోదర ప్రేమ

## (Brotherly Kindness)

1 యోహాను 2:9-10

వెలుగులో ఉన్నానని చెప్పుకొనుచు, తన సహోదరుని ద్వేషించువాడు ఇప్పటి వరకు చీకటిలోనేయున్నాడు. తన సహోదరుని ప్రేమించువాడు వెలుగులో ఉన్నవాడు. అతనియందు అభ్యంతరకారణమేమియులేదు.

దీనిని గూర్చి దేవుని ప్రవక్త ఏమని అన్నాడో వినండి.

నీవు దీవెనకరముగా ఉందగోరినట్లైతే, నీవు దీవెన పొందగోరినట్లైతే, ఒక మనిషి నీయెడల తప్పుచేసినపుడు, అతడు న్యాయముగా, సంపూర్ణముగా నీపట్ల తప్పుచేశాడు. అతడు.... నీపట్ల అతడు తప్పుచేశాడు. మరియు అతడు నీపట్ల తప్పు చేసియున్నాడని నీవు ఎరుగుదువు. నీపట్ల అతడు చెడుగుచేశాడు. నీవు దానిని ఎత్తిచూపవద్దు, దేవుని ముందు ప్రార్ధనలోనికి అతనిని తీసుకొనివెళ్ళుము. ఏదో స్వార్ధపూరితమైన విధానములో నీవు దానిని తీసుకెళ్ళవద్దు. “సరే, నేను ఇది చేయవలసియున్నదని”, చెప్పవద్దు. కాని నీభుజమును అతని భుజముతో కలిపి నిలబడి, మన తండ్రియైన దేవుని సన్నిధిలో నిలబడండి. ఆ రీతిగా దేవుని సన్నిధిలో తప్పక ప్రార్ధన చేయండి. చెప్పండి. “తండ్రి, ఇక్కడ నా సోదరుడు యున్నాడు.. మరియు అతడు నిజముగా నాయెడల తప్పుచేశాడు. అతడు శిక్షకు పాత్రుడు, ఏలయనగా అతడు నాయెడల చెడుగు చేసియున్నాడు. మరియు అతడు ఎందుకు చేశాదో నాకు కనబడుటలేదు”.

దేవుడే అతనితో మాట్లాడనిమ్ము. బహుశ నీవు చూడగలవు, ఎందుకు ఆ మనిషి అలా వెళ్ళాడో, సాతాను అతనిని ఎక్కడ ఊపింది, మరియు అతడు దానిని చేయుటకు ఏది కారణమైనది. అతడు సంపూర్ణముగా తప్పుయైయున్నప్పటికి, నీవు దేవుని సింహాసనము విడువక మునుపు, ఆ మనిషి పట్ల నీవు జాలిని కనబరచవలెను. నీవు ఆ మనిషిపట్ల సానుభూతిని వ్యక్తపరుస్తావు. మరలా తిరిగి నీవు భూమి మీదికి వెళ్ళినపుడు నీవు ఆ సహోదరునియొద్దకు వెళ్ళి, అతనితో కరచాలనము చేయుము. ఏలయనగా అతడు దేనిగుండా వెళ్ళియున్నాడో నీవు ఎరిగియున్నావు. నీవు ఒక మర్త్యునితో దేవుని సన్నిధిలో నిలబడి ఎవరినీ దోషిగా తీర్పు తీర్చలేవు. నేను అదినమ్మను, లేదండి. అతడు ఒక పరమ పాపియైనప్పటికీ.

మరియు పొరపాటు చేసిన సహోదరుని సంగతి ఏమిటి? అతడు తప్పు అని నేను చెప్పినప్పటికి, అతడు తప్పుకాకపోయినప్పటికి, అతడు తప్పు అని కొన్నిసార్లు నిందించబడతాడు. కాని అతడు తప్పుగా యున్నట్లైతే, సరే, అతనిని దేవుని సింహాసనము యొద్దకు మనము తీసుకొని వెళ్ళినట్లైతే, మన సోదరునితో మనము, ఒకరితో ఒకరము భుజము కలిపి నిలబడినట్లైతే, అతడు ఒక మర్త్యుడైయున్నాడని ఎరిగి, బహుశా అతని గమ్యము, మనము అతనిపట్ల చూపు భావనపై ఆధారపడి యున్నట్లైతే, మనము దేవుని సింహాసనము యొద్దనుండి తిరిగి వచ్చి, మనలో ప్రతి ఒక్కరము నేరారోపణతో యున్నామని మనము గ్రహిస్తాము. మరియు ఒకరియొద్ద నుండి మరొకరికి సహాయము అవసరమని గ్రహిస్తాము. మంచి పని ఏమిటనగా అతని కొరకు ప్రార్థించుటయే.

మంచిది. ఇప్పుడు పరిపూర్ణతలోనికి వద్దాము... మంచిది. తరువాత అరవదిగా, దానికి సహోదర ప్రేమను, అమర్చుకొనుడని బైబిలు చెప్పుచున్నది (2 పేతురు 1:3-11) ఇప్పుడు అది మంచిదైయున్నది. ఆరవది, ఏడవది, మంచిది. సహోదర ప్రేమను అమర్చుకొనుట. మంచిది. మనము దానిలోనికి వెళ్ళినపుడు, సహోదర ప్రేమలోనికి, ఇప్పుడు దాని స్థానములో నిన్ను నీవు ఉంచుకొనుము. (లూకా 6:31). ఇప్పుడు నీవంటావు " నా సోదరుడు, నాపట్ల తప్పుచేసియున్నాడు", పేతురు అన్నాడు, ఒకరోజులో నేను అతనిని ఏడు సార్లు క్షమించవచ్చునా? (మత్తయి 18:21-22).

ఆయన అన్నాడు, "డెబ్బయి ఏడులు మట్టుకు", (అనగా 490 సార్లు) చూచారా, సహోదర ప్రేమ. ఇప్పుడు నీవు చూడు, ఒక సోదరుడు పూర్తిగా సుతి తప్పి పోయాడనుకోండి, అతనితో నీవు అసహనముగా యుండవద్దు. చూశారా? వద్దు. చూశారా? అతనిపట్ల దయగా యుందుము. ఎలాగైనా ముందుకు వెళ్ళుము.

ఈ మధ్యనే నాతో ఒకరన్నారు. నీవు చేయుచున్నట్లుగా నీవు ఈ కార్యములు ఎలానమ్మి, ఇంకను నీవు అసెంబ్లీస్ ఆఫ్ గాడ్ యొద్దకు, ఏకత్వము వారి యొద్దకు వెళ్ళగలవు? సరే చూడు, సహోదర ప్రేమ, ఒక దినమున అది జరుగునని నీరీక్షణ. చూశారా? అతనితో సహనమును కలిగియుండుట, దీర్ఘశాంతమును కలిగియుండుట, అతనిని ఓర్చుకొనుట, అతడు నమ్మియున్న దానిని గ్రహించే జ్ఞానము మనకు కావలసియున్నది. గుర్తుంచుకో, అది అతని హృదయములో యున్నది. అది అదేయై యున్నది. దయతో, సాత్వికముతో అతనియొద్దకు వెళ్ళే సద్గుణమునీలో నీకు కావలసియున్నది. ఒక దినమున దేవుడు అతనిని లోనికి తెస్తాదనే నమ్మకము నీకు వుండవలసియున్నది. చూశారా? సహోదర ప్రేమ.

"నీవు నన్ను బయటకు త్రోయలేవు, కారణము నేను నిన్ను ప్రేమించుచున్నాను. చూశారా, మీరు దానిని ఏమాత్రము చేయలేరు". నేను చెప్పియున్నాను, "మీలో అనేకమంది అక్కడవున్న సోదరులు నన్ను ప్రేమించుచున్నారు. మరియు నాయందు

నమ్మిక కలిగి యున్నారు". నేనన్నాను "వారు ఎలాగైనా వస్తారు". నేను చెప్పాను, వారు వస్తారు. మీరు నన్ను బయటకు త్రోయలేరు. మీరు నన్ను బయటకు త్రోసినట్లయితే నేను మిమ్మును లోనికి తోస్తాను". నేను చెప్పాను.... నీవు ఒక గుండ్రని గీత గీచుకొన్నప్పుడు, దేవుని కృపనుబట్టి, నన్ను మరొక గీత గీయనియ్యండి, తిరిగి నిన్ను తిన్నగా లోనికి లాగనియ్యండి. అది నిజము. వారిని తిన్నగా వెనుకకు లాడండి....

మత షరతులతో యున్న అనేకమంది ప్రజలతో ఎడతెగని, నా అసమ్మతిని నాశాయ శక్తుల వారికి చూపించాను. కాని తరువాత అతని చేతిని అందుకోలేకపోయినట్లయితే, ఆ విషయము ఎంత పదునుగా వున్నప్పటికి పరువాలేదు. అతని చేతులను పట్టుకొని చెప్పండి, "మన మధ్యయున్న మంచి అవగాహన యొక్క వెలుగులో, ఇంకా ఆ వ్యక్తిని ప్రేమిస్తున్నానని చెప్పండి. (ఏదో పెదవుల నుండి చెప్పుట కాదు, కాని హృదయము నుండియే) అప్పుడు నేను అందరియొద్దకు వెళ్ళి ప్రజలతో మాట్లాడుటకు ప్రయత్నించు భాద్యతను కలిగియున్నాను. ఏలయనగా మనము దానిని తప్పక చేయవలసియున్నది, మనము తప్పక ఆ వ్యక్తిని ప్రేమించవలసి యున్నది. చూశారా? అన్నిరకములైన ప్రజల యొద్దకు, వివిధములైన పూజా పద్ధతులు కలిగినవారి యొద్దకు, మరియు రకరకములైన మతస్థుల యొద్దకు వెళ్ళి, బైబిలును ముందుంచి, చెప్పండి, "ఇప్పుడు మీయొక్క సిద్ధాంతము నుండి లేక మీ యొక్క నీతి శాస్త్రముల గ్రంథముల నుండిగాక, బైబిలులో నుండి చర్చించుదాము". బహుశ కొన్ని సార్లు, మనుషులు కోసినట్లుగా లేచి నిలబడతారు. కాని ఆ మనిషంటే నాకు ఇష్టము లేదనే ఒక్క తలంపు నాలోకి వచ్చినదంటే, అప్పుడు నాకు ఒక విషయము తెలుసు, దేవుని ఆత్మ నాలోనుండి వెడలిపోయి యున్నది. ఆ మనిషి అంటే నాకు ఇష్టము లేదు అని నీవు భావించినట్లైతే, నాలో అక్కడ ఏదో తప్పుయున్నది.

ఏలయనగా క్రీస్తు ఆత్మ, వారు ఆయనను.... సిలువ వేస్తున్నప్పుడు, తన సొంత ప్రజలు ఆయనకు మేకులు కొడుతున్నపుడు, ఆయనచే సృజించబడిన ఆయన ప్రజలే, ఆయన సృజించిన మేకులను తిరిగి ఆయన మానవ దేహములోనికి గ్రుచ్చుచున్నారు, అయిననూ, సంపూర్ణమైన ప్రేమగల హృదయముతో ఆయన కేక వేశాడు. "తండ్రి వారిని క్షమించుము, వారు ఏమి చేయుచున్నారో వారు ఎరుగరు". నీవు చూశావా? (యోహాను 19:30).

ఇప్పుడు సాతాను చెప్పే ఒక్క మురికి సంగతిని కూడా నీవు వినవద్దు. చూశారా? సాతాను నీకు ఎవరినైనా చూపించి, క్రీస్తు శరీరములోని సభ్యులలో ఒకరిమీద, ఏదైనా చెడుగు చెప్పినట్లైతే నీవు దానిని నమ్మవద్దు. నీవు దానిని నమ్మిన వెంటనే, నీవు నీ అనుభవమును చెరుపుకొంటావు.

క్రీస్తు శరీరములోని సభ్యులు ఎవరైనా ఏదైనా చెడుగు చేయుట నీవు చూసినట్లైతే, దానిని నీవు ఎవరికీ చెప్పవద్దు. కాని ఆ వ్యక్తి దగ్గరకు వెళ్ళి ప్రేమతో నీవు వారిని

మరలా క్రీస్తు నొద్దకు తేగలవేమో చూడుము. మరియు నీవు దానిని చేయలేకపోయినట్టైతే, అప్పుడు ఆ ఒక్కడికే దానిని చెప్పు, లేక నీతో వారిని తీసుకొని వెళ్ళు. లేఖనము చెప్పినట్లుగా చేయుము ( మత్తయి 18:15-17.)

"ఫలానా సహోదరి అలాటిది, పలానా సహోదరుడు అలాంటివాడు", అని ఎవరైనా చెప్పినట్టైతే, దానిలో ఒక్క మాటను కూడా నీవు నమ్మవద్దు. ఏలయనగా, గుర్తుంచుకో, అది దయ్యము, దానిలో ఒక్క మాటను కూడా నీవు నమ్మవద్దు. ఏలయనగా, గుర్తుంచుకో, అది దయ్యము. నిన్ను ముక్కలు చేయుటకు ప్రయత్నించుచున్నది. ఇప్పుడు కేవలము ఆయన లోనికి వచ్చుట కొరకు ఎదురుచూడుము. ఏలయనగా దానిని ఆయన చేయును. ఇప్పుడు ఇంటి యొక్క యజమానిని (అనగా విశ్వాసమును) అక్కడనే నిలబడనిమ్ము, మరియు నీవు ఒక్క మాటను కూడా తీసుకొనవద్దు. ఈ ప్రజలు నీతో పరలోకపు స్థలములలో కూర్చొండియున్నారు. దేవుని దీవెనలచుట్టూ వారు కలసి సహవాసము చేయుచూ, బల్ల యొద్ద ప్రభు రాత్రి భోజనమును తీసుకొనుచున్నారు, మరియు పరిశుద్ధాత్మ వారు దేవుని పిల్లలని సాక్ష్యమిచ్చుచున్నాడు. కాబట్టి మనము ఎంతో తియ్యగా, దయగల హృదయముతో, ఒకరినొకరు క్షమించుచూ, ఒకరినొకరు ప్రేమింతుము. మరియు బయట వ్యక్తి నీమీద చెడుగా మాట్లాడినట్టైతే, నీవు దానికి మారుగా తియ్యగా మాట్లాడుము. అప్పుడు గమనించు, అది ఎంత తియ్యగా నీయొద్దకు తిరిగి వస్తుందో. అది నిజము. ఎల్లప్పుడు చెడుకు మంచిని, ద్వేషమునకు ప్రతిగా ప్రేమను చూపుము. (మత్తయి 5:43-48).

ఇప్పుడు దానిని నిశ్చయముగా చేయండి, దేవునికి నిన్ను నీవు దానిపట్ల ఒప్పందము చేయుము. "ప్రభువా, నీ కృపద్వారా దానినే నేను ఇక చేస్తాను". ఎవరైనా నీపట్ల చెడును చెప్పినప్పటికి పరవాలేదు, వారిపట్ల తిరిగి మంచి చెప్పుము. చెడుగును తలంచవద్దు. నీవు చెడుగును తలంచినట్టైతే, దానిని ఏదో వేషధారణతో చెప్పినట్టైతే, అప్పుడు నీవు తప్పుయైయున్నావు. చివరకు నీవు అవ్యక్తి గూర్చి మంచిగా తలంచువరకు, నిన్ను నీవు దేవునికి లగ్నము చేసుకొంటూ వుండుము. దానిని చేయవలసిన విధానము అదే. అప్పుడు దేవుని దీవెనలయొక్క మాధుర్యము. నీ ఆత్మను కప్పివేయును. జయ జీవితమును ఆరీతిగానే జీవించగలము. నీవు ప్రేమలో యున్నంతవరకు, నీకు ఏదియు హానిచేయదు

(1యోహాను 4:16)

చూశారా, "నీకు భాషలున్నను, అవి నిలిచిపోవును. నీకు జ్ఞానమున్నను, అది గతించి పోవును. ప్రవచనములు, నిరర్థకమగును. కాని నీవు ప్రేమను కలిగియున్నపుడు అది నిరంతరము నిలుచును" (1 కొరింథీ 13:1-10) చూశారా?

నిన్ను ప్రేమించిన వారిని మాత్రమే నీవు ప్రేమించవద్దు, కాని నిన్ను ప్రేమించనివారిని కూడా ప్రేమించుము. ఏలయనగా నన్ను ప్రేమించు ఏ వ్యక్తినైనా

నేను ప్రేమించుట సులభము, కాని నిన్ను ప్రేమించని వ్యక్తిని ప్రేమించుటకు ప్రయత్నించుము. నీవు ఒక క్రైస్తవుడవో కాదో, అక్కడ మాత్రమే నీవు పరీక్షించగలవు. ఎవరో నిన్ను ప్రేమించుటలేదు, అయినను నీ హృదయములో వారిని నీవు ప్రేమించుచున్నావు... ఇప్పుడు నీవు దానిని చేయకపోయినట్లైతే, అప్పుడు నీవు దేవుని పట్టుకొనియుందుము. అది అక్కడ యున్నది, కారణము అది సత్యమైయున్నదని నేను ఎరిగియున్నాను. ఆమెన్. అది సత్యమని నాకు తెలియును.

అనేకసార్లు అక్కడే ఒక సేవకుడు పొరపాటు చేయును. ఒక ప్రశస్తమైన సహోదరుడు, తన పొరుగు వారి మధ్యలోనికి వచ్చి, అతడు మంచిదానిని చేయుటకు ప్రయత్నిస్తూ ప్రజలను మంచి మార్గములోనికి నడుపుతున్నపుడు, అక్కడ వున్న అవిశ్వాసులకు మరియు ఎంతో పేరు పొందిన నామకార్ధ క్రైస్తవులకు, ఆ పొరుగువారి మధ్య, ఆ మనిషిని పడద్రోయుటకు, సాతాను ప్రతిదానిని వ్రేలుచూపి వారికి చూపించును. వాడు దానిని చేస్తాడు. నీకు తెలుసా, ఒక నిజమైన క్రైస్తవుని విధానము ఏదనగా, ఒక సహోదరునికి తెలియకుండా సమస్తమును నీవు చేతనైనంతమట్టుకు దానిని దాసిపెట్టుటయే. అతని చెడ్డ పనులను గూర్చి మాట్లాడవద్దు. కేవలము అతని మంచి పనులను మాత్రము చెప్పండి. అతని గూర్చి నీవు ఎరిగిన మంచిని మాత్రమే చెప్పుము. ఏదైనా చెడ్డ విషయముంటే దానిని ఒంటరిగా విడిచిపెట్టుము. ఈ దీనవ్యక్తి, ఎలాగైన తగినంత వ్యతిరేకతను అతనిమీద కలిగియున్నాడు. నీవు కఱ్ఱ తీసుకొని ఇంకా గుంటలోనికి, అతనిని నీవు బలముగా నెట్టవద్దు, అతడు ఇదివరకే దానిలో పడియున్నాడు. అతనిని పైకి తీయుటకు అతనికి సహాయము చేయుము. ఈ దినమున మనలో అనేకమంది, ఈ దినమున అనేకమంది ప్రజలు, నేను దీనిని తప్పక చెప్పాలి, పడిపోయిన వాడిని ఇంకా గుంటలోనికే నెట్టుచున్నారు. వారికి ఇంకా ఏదైనా దొరికినట్లైతే ఇంకా చెడుగును అతని మీద చెబుతారు.

ఇప్పుడు ఉదాహరణకు సహోదరులగు మీలో ఒకరు తప్పు చేసినట్లైతే, ఏదో పొరపాటు చేసినట్లైతే, అది నీవును చేయుటకు బద్ధుడవై యున్నావు. నేను కూడా, మనలో ప్రతి ఒక్కరు, కాని మనము ముందుకు కలిసి వెళుచుండగా గుర్తుంచుకోండి. మనము సోదరులమైయున్నాము. మనకు ఏదైనా తగాదాయున్నట్లైతే, మనము ఒకరితో ఒకరము పోట్లాడుదాము. దానిని కలిపి తీసుకొనిరండి. మన సహోదరులు ముందుకు దానిని తెచ్చి, దానిని పరిష్కరించండి.

ఇప్పుడు వారు బ్రైన్ హాం కుటుంబములో కూడా దానినే చేసేవారు. చిన్నవారిలో ఎవరైనా తప్పుచేసినట్లైతే, దానిగూర్చి వారు నాకు చెప్పేవారు. కారణము నేను అందరిలో పెద్దవాడను. మరియు నేను అక్కడ నిలబడి, ఏది తప్పైయైయున్నదో, ఏది ఒప్పైయైయున్నదో నేను చూడవలెను. సరే, వారిలో ఎవరు తప్పైయైయున్నారో, ఎవరు ఒప్పైయైయున్నారో. అది నాయొక్క తీర్మానమైయున్నది. వారు ఇంకనూ దానిని నమ్మకపోయినట్లైతే, అప్పుడు వారు వెనుకకు వెళ్ళి, నావెనుకకూడా దానిని గూర్చి

పోట్లాడుకొంటారు. కాని వారు ఇంకను సోదరులైయున్నారు. నీవు చూశావా? వారు ఇంటిముందు ఒకరితో ఒకరు పోట్లాడుతూ యుంటారు, వారు ఇంటి వెనుక కూడా ఒకరితో ఒకరు పోట్లాడుతూయుంటారు. కాబట్టి అది ఆరీతిగా యున్నది, మరియు ఇంకనూ వారు సోదరులైయున్నారు.

సరే, ఆరీతిగానే మనము దానిని చేయవలసియున్నది. చూశారా? మరియు ఎవరిమీదైనా, నీ సోదరుని మీద నీకు ఏదైనా వ్యతిరేకముగా యున్నట్లైతే, అది తప్పుయైయున్నప్పటికీ, దానిని గూర్చి మరొకరికి చెప్పువద్దు, అతని దగ్గరకే వెళ్ళి, అతనికే దానిని చెప్పుము. అతడు నీతో వాదము చేసినట్లైతే, అప్పుడు నీతో మరొకరిని తీసుకొని వెళ్ళుము. బైబిలు చెప్పిన రీతిగా దానిని పైకితెమ్ము,

ఈ కాలముయొక్క గొప్ప గురుతు, మనలను హెచ్చరిక చేయుట మనము చూస్తాము. కాలము సమీపయైయున్నది. ఓ, దీనిని పవిత్రముగా తీసుకొందాము. మనము ఒకరినొకరు. ప్రేమించవలసియున్నది. ఓ, మై, మనము తప్పక ఎంతో ప్రేమతో యుండాలి. ఒకరిమీద ఒకరు ఎన్నడూ చెడుగును మాట్లాడవద్దు. ఎవరైనా పొరపాటు చేసినట్లైతే, వెంటనే అతని కొరకు ప్రార్థన చేయండి. మనము దీనిలో దేవునితో కలసియున్నాము.

మనము సోదరులము మరియు సహోదరీలమైయున్నాము. ఓ, దైవభక్తితో జీవించండి. దేవుని కుమార్తెలవలె జీవించండి. దేవుని కుమారులవలె జీవించండి. తియ్యగా, దీనముగా జీవించండి. నీ ఆలోచనలో ఏ చెడుగు నీ హృదయము లోనికి రానియ్యవద్దు. దానిని కేవలము రద్దు చెయ్యండి (ఫిలిప్పీ 4:8), అది నీ తలుపు తట్టినట్లైతే, దానిని తీసి పారవేయుము, కేవలము నీ ఆనవాలును చూపించుము, "నేను రక్తము క్రింద యున్నానని", నడుస్తూ యుందుము.

మీరు తప్పక ఒకరినొకరు ప్రేమించాలి (యోహాను 13:34-35), విశ్వాసులు తప్పక లోకమునుండి తమ్మును వేరు చేసుకోవలెను. ఏదో తేలికగా దానిని తీసుకొనవద్దు. తరువాత, టేపుమీద దీనిని వినుచున్న మీరు, స్త్రీలు, పురుషులు ఒక నిమిషము వినండి. మీరు ఎన్నడైనా నన్ను నమ్మినట్లైతే, ఇప్పుడు మీరు దానిని నమ్మండి. ఇది ఒకరితో ఒకరు వాదించుట మానివేసే సమయము. బైబిలు యొక్క వర్తమానమును నమ్మండి.

యేసుక్రీస్తును నమ్మండి, ప్రేమించండి, ఘనపర్చుకోండి, ఒకరిని ఒకరు గౌరవించండి. పురుషులారా, మీభార్యలను గౌరవించండి. మీ గృహములను గౌరవించండి, మీ ఇంటిని ఒక్కటిగా ప్రోగుచేయండి, ఏలయనగా గుర్తుంచుకోండి, ఈ గొట్టెపిల్ల ఒక్కరికేకాదు,

ఇంటి వారందరికి. ఇంటి వారందరూ తేబడవలసియున్నది. సమస్తములోనికి తేబడవలసియున్నది. మనము ఒకరినొకరు ప్రేమించవలెను, మరియు విశ్వాసులు లోకము. నుండి తమ్మును తాము వేరుచేసికోవలసియున్నది.

=వటవతీవఅ౧వం:

1. గొప్ప ఆజ్ఞ (58–0301జు) పేరా 12జు 13
2. పరిపూర్ణ మనుష్యుని వ్యక్తిత్వము, పేజి. 45
3. దైవత్వము వివరించబడెను. పేరా. 253–254.
4. షాలోమ్ పేరా 45–46
5. అతీతమైన జ్ఞానేంద్రియము, పేరా. 35–41.
6. యేసు పక్షముగా ఉండుట. పేరా, 130–133.
7. గురుతు (63–0901వీ) పేరా. 34–35.